# లక్ష్మీబాంబు

శివల జగన్నాథరావు

రేపే దీపావళి!

పది రోజుల్నించీ మా కంసుడూ, శిశుపాలుడూ ఒకటే పోరు పెడుతున్నారు. ఆ పేర్లు చూసి ఎవరో అనుకోకండి! ఆ రెండు పేర్లూ మా ఇద్దరి రాక్షస వెధవల పేర్లు! "ఏవిటీ ఘోరం? పిల్లలకవా పేర్లు?". అని మా ఆవిడా, చుట్టాలూ అందరూ నా మీద దాడి చేశారు.

"నా యిష్టం! నేను అలాగే పిలుస్తాను వాళ్ళని. రాక్షసులికి ఆ పేర్లే సముచితం!" అని గట్టిగా చెప్పాను! సరే!ఆ గొడవైందా?మా రాక్షసుల వాంటెంగేవిటంటే, వాళ్ళకి దీపావళినాడు కాల్చుకుందికి "లక్ష్మీబాంబు" కొనాలిట!ఇరుగుపొరుగుఇళ్ళల్లో లక్ష్మీబాంబులు కాల్చడం వాళ్ళు కన్నారుట. విన్నారుట! నేనింతవరకూ ఆ బాంబు కొనలేదు, తక్కిన సరుకులన్నీ అంతో ఇంతో తెచ్చాను. మా వాళ్ళకి వాటన్నిటితో సంతృప్తి కలగలేదు. ఎన్నివున్నా, మరోటేది వుండదో, అదే కావాలనిపించడం మనిషి బుద్ధనుకుంటాను. లక్ష్మీబాంబు చాలా బాగా పేల్తుందిట! దాని శబ్దం ముందు మరే శబ్దం పనికిరాద న్నారు కంసుడు, శిశుపాలుడూను!

"వెధవల్లారా! ఆ శబ్దానికి మీకు చెవుడొచ్చేస్తుం దిరా?" అంది 'మాలక్ష్మి'. నేనూ అమాటే చెప్తే- "మాకేం రాదు. మీకే వస్తుంది చెవుడు" అన్నారు ఇద్దరూ! ఎంత బటాచోరుతనవో చూడండి! "మీ నోటికి హద్దులేదు! నేనేం కొనను పొండి!" అని కసిరాను.ఇద్దరూ గోలగోల. పుస్తకాలు ఇల్లంతా చిమ్మే సేరు!బట్టలన్నీ నాలుగు పక్కలా మడతలు విప్పేసే సేరు! గిన్నెలు కంచాలూ ఎత్తేసేరు! మీకు తెలీదుగాని, పిల్లల్లో ఇంత రాక్షసతనం మా ఇంట్లోనే ఉంది! మరి నేనుత్తినే పెట్టేనా వాళ్ళకా పేర్లు! కంసుడికీ, శిశుపాలు డుకీ వాళ్ళమాటే చెల్లాలి!లేకపోతే ఎంత అఘాయిత్యాని కయినా వెనుకాడరు!

మీకు చెప్పకేంగానీ, నాకు లక్ష్మీబాంబంటే చాలా హడల్!గొప్ప పిరికితనం!!చిన్నప్పుడంటే, నా పదోయేట మానాన్న లక్ష్మీబాంబు దీపావళికి తీసుకువస్తే, నరకచతుర్దశినాడే వుండలేక, అది అంటించేను. మొదట తుస్సె అని వూరుకుంది. సరిగ్గా అంటించలేదని, కాల్తున్న కాకర పువ్వొత్తితో దగ్గరకి వెళ్ళేను. అంతే!!ఢమ్మంది ఆ తరవాతేం జరిగిందో నాకు తెలీలేదు.

ఒంటి మీదకి తెలివి వచ్చేక తెల్సింది. నా ఒళ్ళు, మొహం అక్కడక్కడా కాలినాయని! ఒకటేమంట బాధ నరకయాతన.

కాలంతో ఆ గాయాలు పోయి, వాటి మచ్చలు మిగిలేయి. ఆ జ్ఞాపకం మాత్రం నన్ను ప్రతీ దీపావళికీ వెన్నాడుతూనే వుంటుంది!అప్పట్నించీ లక్ష్మీబాంబంటే నాకు మహాభయం! పెళ్ళిలో ఆవిడ పేరడిగితే, "లక్ష్మి" అని చెప్పగానే నా గుండె ఎందుకో ఝల్లుమంది! ఆవిడ లక్ష్మి అయితే కావచ్చును కాని, 'బాంబు' మట్టుకు అవకూడదని కోరుకున్నాను. కాని--

'పూజాపునస్కారాలు లేక బూజుపట్టి వున్నాను. నైవేద్యం పెట్టు! నా మహిమ చూపిస్తాను!' అన్నాట్ట ఓ దేవుడు!

లక్ష్మి నిజంగా బాంబే!! అంత నోరూ!అంత ధాటి! అంత జోరుకలదే. అయితే, ఇన్నాళ్ళూ, తన ధాటీ వెల్లు బడయ్యే అవకాశం రాలేదు! కారణాలు చాలా వున్నాయి. వాళ్ళింటిలో ఆర్థికస్తోమత అంతంతమాత్రం. 'ఏదో తింటూన్నాం ఎలాగో బతికేస్తున్నాం' అన్నట్టు లక్ష్మి, తల్లిదండ్రుల మధ్యా, అన్నదమ్ములు, అప్ప చెల్లెళ్ళమధ్యా గడిపింది. బతికింది. పరిస్థితులామెనోటిని, ధాటిని మూసిపెట్టేయి.

నా సరసన చేరింది. తన చక్కదనంతో నన్ను గెల్చుకొంది. 'కట్నం అక్కర్లేదు. ఆ పిల్లే కట్నం' అని పెళ్ళి చేసుకొన్నానా-

ఇంక చూడండి!....

తనింటినించీ తెచ్చిన వస్తువులు చాలా కొంచెంతో, నన్ను ఎక్కువగా ఎట్రాక్ట్ చేసింది. పెద్ద నవల!! ఆరువందల పేజీల నవలది. లక్ష్మి పెద్దమనిషి అవు తూనే ఆ నవల్రాయడం ప్రారంభించిందిట.వాళ్ళనాన్న పని చేసే ఆఫీసునించి కాస్త తెల్లటికాయితాలు అప్పుడూ అప్పుడూ పాతికా, ఏభయ్యీ తెచ్చి పడేసేవార్ట. ఇంకు కూడా ఫ్రీయేనట. అదెంతమంచి ఆఫీసో?! లక్ష్మి ఒక ఏడాదిలో ఆరొందల పేజీల నవలా, గుండ్రటి అక్షరా లతో, కుదురుగా రాసి పడేసింది. నవల పేరు- "సాగర తీరంలో సాహసయాత్ర" ఆ నవల రాయడం అయితే రాసేసిందిగానీ, దాన్ని ఎలా పోస్టు చేయాలో, ఎలా పంపాలో, పత్రికల ఎడ్రసులేవిటో ఏవీ 'ఏబీసీడీ'లు తెలీవుట. వాళ్ళింట్లో పరిస్థితి మరీ అన్యాయం.రాసిందని ఆనందించిన వాళ్ళే అంతా కాని, చదివి సంతోషించిన వాళ్ళెవరూ లేరుట. అలా చూసి, ఓ పక్కన వుంచేసే వార్ట. లక్ష్మి వుత్సాహం రాయడం వరకే పరిమితం అయి అలా వుండిపోయింది.శుభ్రంగా ఓ పెద్ద న్యూసుపేపరు చుట్టి, భద్రంగా దాచుకొందా నవల్ని. దానికెప్పుడన్నా మంచి రోజులొస్తాయా? అని పడుకొనేటప్పు డను కొనేదిట.

మా పెళ్ళితో ఆ మంచి రోజులొచ్చాయి ఆ నవలకి.

శోభనంనాడు నవల విషయం చెప్పింది. తొలిముచ్చ ట్లేమో ఇంకానూ. నేను మహా మురుస్తూ. "అమ్మో! అయితే నువ్వు రచయిత్రివి కూడా అన్నమాట? ఎంత అదృష్టం నాది!" అన్నాను. ఇంకా పేలేను.

"ఇంతకీ నువ్వు సాహిత్యం చదివేవా? ఏం చదివేవు? ఎలా ప్రేరణ పొందీ, అంత నవల్రాసేవు?" అడిగాను.

"పుస్తకాలా?మా మామ్మ పెట్లో మదన కామరాజు కథలు చదివేను.మా తాత భోషాణంలో కాశీ మజిలీలు చదివేను. ఆ పైన పక్కవాళ్ళింట్లోంచీ రకరకాల పుస్త కాలు తీసుకొచ్చి చదివేదాన్ని. వెధవది! అందరివీ నేను చదవడం ఏవిటి? నేన్రాసింది మరోళ్ళెందుకు చదవ కూడదు?అనిపించి,ఆ నవల రాయడం ఆరంభించే నండీ!" అని చెప్పింది లక్ష్మి. అలా చెప్పింది వూరుకోలే దంతటితో.

ఆ మర్నాటినించీ పోరడం సాగించింది నన్ను.

"ఏవండీ నా నవలని ఏదయినా పత్రిక్కి పంపండీ"

నేను ఇంకా మాంధి తొలిరోజుల్లో వున్నానేమో-

బుర్ర గంగిరెద్దులా వూపేసి, అంత నవలనీ, బోలెడంత పోస్టేజీ రెండువేపులా భరించి, మరీ వో ప్రముఖ పత్రిక్కి పంపితే-

'ఇస్తినమ్మవాయనం! పుచ్చుకున్నవాయనం'అయింది

పది రోజులేనా తిరక్కుండా తిరిగొచ్చేసిందా బాంబులాంటి నవల. ప్రాణం వుసూరుమన్పించింది. ఆ పోస్టేజీ పెడ్తే చక్కగా ఏ మంచి వస్తువేనా కొనుక్కుందుము అనుకున్నాను.నా డబ్బు దండుగవడం కాకుండా, నవల తిరిగొచ్చినందుకు, మా లక్ష్మి రాగాలు ఒకటే! వుపవాసాలు, మూగనోములు

నేరకపోయీ చేసుకున్నానీ నవలా రచయిత్రినని చెంపలు వాయించుకున్నాను. కేవలం చూసేసి ఒప్పేసుకున్నానుగానీ, కాస్తేనా మాట్లాడి వుంటే ఎంత బావుండేదీ?! ''ఏవమ్మా? చదూకున్నావా?నీ అలవాట్లేమిటి? వంటా? రచనా? ఏం వొండుతావూ?.. ఇత్యాదులడగాల్సిందే?! అయ్యో!

అక్కడితో అయిందా? లేదే

మరో పత్రిక్కది పంపేదాక, నా ప్రాణాలు తోడేసేది లక్ష్మి. ఒకటా? రెండా? ఆరొందల పేజీల నవలాయె! మొయ్యడానికే చస్తాడే పోస్టుమేను, రెండు వేపులా పోస్టేజితో, నా ఇల్లు గుల్ల అవుతోందే. నేను లక్ష్మికి కట్టేనా పుస్తే ఆ నవలకా నా బుర్ర తిరిగి పోతోంది.

'సాగర తీరంలో సాహసయాత్ర' మమ్మల్ని మహా యాతన పెట్టేసింది!

మాకిద్దరు రాక్షసులు పుట్టుకొచ్చేరుకాని-

లక్ష్మి నవల మాత్రం అచ్చవలేదు. ఎన్నెన్ని పత్రికలున్నాయో, అన్నిటికి వెళ్ళిందది. మళ్ళా మా ఇంటిని వెదుక్కుంటూ వచ్చేసింది. కనీ పెంచిన బిడ్డని బోలెడంత పోస్టేజి కట్నంతో, పత్రిక అత్తారింటికి పంపితే, ఆ సంపాదక మొగుడు ఏలుకోను పొమ్మని తోలేస్తుంటే సిగ్గు, శరం వొదిలి, ప్రతి మొగుణ్ణి ఆశ్రయిస్తే ప్రతీ వాడూ తగిలేస్తే.. ఎలా ఛస్తాం మేం? ఆ రచయిత్రి తల్లి బాధని మాళ్ళేక ఛస్తున్నాను. ఈ యాతన మరే మొగుడికీ వుండదేమో. నాకే వుందా నారాయణా, లక్ష్మిబాంబు అయి పేలడం ప్రారంభించింది. ఆ పుస్తకాల వాళ్ళందర్నీ తిట్టేంది. పిల్లల్ని తిట్టేంది. వాళ్ళ వీపులమీద బాంబులు పేలేవి. వాళ్ళేం తక్కువా? గిన్నెలూ, కంచాలూ ఎత్తేసీ, విసిరీ ఇంట్లో దీపావళి చేసేస్తున్నారు. నా బుర్రలో రోజూ దీపావళే.

నిజం చెప్పొద్దూ? లక్ష్మి ఏనాడూ ఓ మంచి చీరె కొనమని తన నోటితో తనడగలేదు. నేనే కొన్నాను. నగానట్రా కొనమనలేదు. కోరిందల్లా, నవల అచ్చేయించమనేది. అంతే అదెలా సాధ్యం ?!

పబ్లిషర్లకి రాయమన్నారు నా ఫ్రెండ్సు, మా గోడు ఆలకించి

రాశాను పబ్లిషరుకి, నవల పంపాను. నచ్చలేదని తిప్పి పంపేరు, అయిదుగురు పబ్లిషర్లూ ఒక్కటే మాటాడేరు అయికమత్యంగాను.

''మీరు ప్రింటింగు ఛార్జీలు పెట్టుకొని, అచ్చేయిం



మకోండి!" అని నా ఫ్రెండోడు శకుని సంహా ఇచ్చేడు. ఆ మాట వాడు మా ఇంటి కొచ్చి మరీ చెప్పేడు. లక్ష్మి ఇంక ఊరుకోలేదు ఏం చేస్తాను? పాపం ఏనాడు ఓ చీర, నగా కొనమన్లేదు. ఇదే కదా ఆమె మనసు పడ్డది? ఆరొందల పేజీల నవలకి అయ్యేయ్యే ఖర్చంతా భరించేస రికి తల ప్రాణం తోక్కొచ్చింది. ఓ పబ్లిషరుతో వెళ్ళి మరీ మాట్లాడి, డబ్బు ఇచ్చేసి మరీ ఆ పుస్తకం అచ్చేయించాను. "మాదండీ దీంట్లో ఇవాళ చదివే వాళ్ళకి కావలసిన మసాలా లేదండీ. అందేత ఎవ్వరూ చదవరు, కొనరు. మీరే ఖర్చు భరించుకున్నారు గనక, మేం ప్రింట్ చేశాం. అంతే, కావలిస్తే వో ప్రకటనిస్తాం అంతకంటే ఏం చేయలేం" అని చెప్పాడు పబ్లిషరు.

"అయితే ఇందులో ఏముండాలంటారు?" అడిగాను.

"ఏమీలేదు.."

"ఏమీ లేదా? ఏమీ?"

'అదే మీరు మాకేం శ్రుతులేమిటండీ? మేం పుస్తకాలు చెప్తాంసార్. ఈ నవల వంటి పిల్లలి కాన్ఫా ఉపయోగపడదు. మీరు చదివేరా?"

నా గుండెలో లక్ష్మీబాంబు పేలింది. నేను చదివేనా? అదే చేసే ఏం చెప్తా? ఇన్నేళ్ళా అంత డబ్బొ దాని మీద పోసిన వాడిని చదవాలని ఎందుకు అనిపించలేదు నాకు? చాలా ఆశ్చర్యమే. చదివేసింటే ఏం జరుగుతాడో అను? వచ్చేను! మళ్ళా అడిగాడతను. "మీరు చదివేరా లేదా?"

ఏం అన్నాగా చెప్పేను. 'మాసారా? భలేవారే. మీరు చదువులంటా ప్రచురణవాళ్ళని, పబ్లిషర్లని ఇంకా పాఠకు లందరిని చదివేయమంటున్నారు? అలా అనడం అన్యాయం కాదూటండీ? మీకో రూలూ వారికోరూలూనా?"

ఏం చెప్పేది నేను? ఆ నవలకాడు గాని .. మా ఇల్లు ఇంటిమింట రోజూ దీపావళి చేసుకొంటోంది. మా సంసారంలో లక్ష్మీబాంబులు అలా పేల్తూనే వున్నాయి.

"అయితే ఏం చేయమంటారు?" దీనంగాఅడిగాను.

ఆ పార్శిలంతా, మొత్తం అచ్చేయించిన వెయ్యి కాపీలూ నా వెంట మోసుకుపొమ్మని, ఖచ్చితంగా చెప్పేశాడా పబ్లిషరు.

"ఏమండీ కాయా? పండా?" అడిగింది లక్ష్మి ఆత్రంతో.

"ఏమిటండీ? పలకరేం? అరే ఆ పార్శిలు ఏమిటండీ?"

నీ నవల! నవలలు

"ఆ?"


లక్ష్మి గబగబా పార్శిలిప్పింది. తను రాసింది అచ్చులో చూసుకొని ఆనంద బాష్పాలు రాల్చింది! ఒక్క పుస్తకానికే, గుక్కెడలా రాల్చింది! వెయ్యి కాపీలామె ఎన్ని బాష్పాలు రాల్చుతుంది?

మనమే అమ్ముకోవాలా?

"కోవాలి ఎవరు కొంటారు?"

మళ్ళా ప్రశ్న, మళ్ళా సమస్య, మళ్ళా బాంబు.

చివరలో అందరికీ ఓ పాతిక పంచిపెట్టింది లక్ష్మి. వాళ్ళు కొనలేరు గనుకా, ఆ నవలలు ఇచ్చేసి, మాతో మాట్లాడటం కూడా మానేసేరు. భయపడుతూ ఏమి




శత్రుత్వం? వెనకటికి హరిశ్చంద్రుణ్ణి నక్షత్రకుడు తగులుకున్నట్టు తగులుకొంది నవల నన్ను. ఏ కాటి కాపరికమ్ముడుపోదును?

"లక్ష్మీ ఒక్క మాట ఆ పుస్తకాలు చదువేసి,

## దీపావళి

దానవులందరిన్ దునిమి,
ధర్మము నిల్పి,
జగమ్ము నేలగా బూని

అనేక రూపముల బొందిన
ఈశ్వర తత్త్వముల్లుగా
పూనికతోడ
దీకటుల
పూర్తిగ ద్రుంపదలంచి, ఒక్కటే
వేనకు వేల దివ్వెలయి,
వెల్గె నిశీధిని
నేటి పండుగన్

—పాయం సత్యనారాయణ

మరెవ్వరికీ ఇవ్వను. మరెవ్వర్నీ శత్రువులుగా చేసుకోను. నీ నవలా పుత్రికని నీ పట్టె పుంచుకో మాకే సంతోషిస్తాండు. ఇప్పు మరింక ఆడి పెట్టకు అని పోయాను!" అని నవ్వుచెప్పాను.

లక్ష్మి మౌనం వహించింది. 'అమ్మయ్యా' అని సంతోషిస్తోంటే-

దీపావళొచ్చింది. రంగులూ, కలుపాయిలూ పుట్టేక, మా ఇంటిలో ఇది ఆలోచించాను. ఈ పండక్కి మాత్రం లక్ష్మీబాంబు కొనాల్సిందేనని, వాళ్ళు పేచీ పెట్టారు. అది కొంటే ఏమవు కాల్చుతారు? లక్ష్మి కాల్చటం, భయం. పిల్లలకి బాంబు పేల్తే వినడం సరదానేగాని కాల్చడం తెలీదు. ఇంతవేరే కాల్చాలి. ఓసారి ప్రమాదం జరిగిందా? మళ్ళీ లక్ష్మీబాంబు తోచేదా, పోను? ఏం రాకేంత చెప్పినా వినడంలేదు.

లక్ష్మీబాంబు బాంబులా లక్ష్మి నవలతో అంత బాయి రానా అయింది. మరో లక్ష్మీబాంబుతో ఎక్కువ వాదన నేను?

"సరే వినండి" అని నా విస్తారనం అనుభవం చెప్పాను.

"అప్పుడు నువ్వు మా అంత ఇప్పుడు పెద్దవదా, ఫర్వాలా కాదు" అన్నారు వాళ్ళు. ప్రాంచిన శిక్షవి బుర్ర మీదే వెయ్యి పేన భస్మమయింటి తరం వాళ్ళది. వాళ్ళేం గోల చేసినా సరే లక్ష్మీబాంబు మాత్రం నేను తీసుకురాలేదు. అందుకే దీపావళంతా ముమ్మర్లు కాల్చుకున్నారు పిల్లలు. సామాను కాదు. ఆ మరునాడు లక్ష్మి "ఓ నాయన దస్త్రాలు రెల్లు కాయితాలు ప్రయింటి" అని చెప్పింది.

"ఎందుకే" బాంబుని చూసినంత భయంతో అడిగాను.

లక్ష్మి దగ్గరగా వచ్చి చెప్పింది.

"ఎందుకేమిటి? మరో నవల రాస్తాను!" ●